
సాక్షి
కాకినాడ

ఆదివారం । 28 । మే । 2023



గోడు విని.. తోడుగా నిలిచి..

ప్రజల కష్టాలు విని.. చలించి.. స్పందించి.. సహాయం అందించి.. తోడుగా ఉన్నాననే మనో ధైర్యం కల్పించడంలో సీఎం జగన్‌ది అగ్రస్థానమనే విషయం మరోసారి రుజువైంది. -8లో▸



సముద్రంలోకి 10,696 క్యూసెక్కులు

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శనివారం 10,696 క్యూసెక్కుల గోదావరి జలాలను సముద్రంలోకి విడిచిపెట్టారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులకు చేరింది.

గరిష్ఠం/కనిష్ఠం
43.5° / 26.5°

	గరిష్ఠం	కనిష్ఠం
రాజమహేంద్రవరం	43.5	26.5
కాకినాడ	41.2	26.5
అమలాపురం	43.0	27.0

ఇది మహా దారుణం కాదా..

● హామీలు ఇచ్చి ఆనక తూచ్ అంటున్న బాబు ● మహానాడు వేళ గుర్తు చేసుకుంటున్న గోదావరి జిల్లా ప్రజలు ● మోసపూరిత హామీలను ఇకపై విశ్వసించేది లేదని స్పష్టీకరణ

సాక్షి ప్రతినిధి, కాకినాడ: ఒడ్డు ఎక్కేదాకా ఓడ మల్లన్న.. ఒడ్డు చేరాక బోడి మల్లన్న అన్న సామెత చంద్రబాబుకు అతికినట్టుగా సరిపోతుంది. అధికారం కోసం ఎడాపెడా హామీలు గుప్పించేయడం.. అధికారంలోకి వచ్చాక బుట్టదాఖలు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. గత ఎన్నికల్లో చంద్రబాబు లెక్క లేనన్ని హామీలిచ్చినా, అట్టహాసంగా మేనిఫెస్టో చూపినా ప్రజలు విశ్వసించలేదు. ఫలితంగా ఘోర పరాభావం ఎదుర్కొన్నారు. తాజాగా ఎన్టీఆర్ శతజయంత్యుత్సవాల పేరిట రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న మహానాడుతో మరోసారి అబద్ధపు హామీలతో ముందుకొచ్చారు. ఈ మహానాడు ప్రత్యేకమైనదంటూ పార్టీ చిహ్నంలో నాగలి, చక్రం, గృహం పెట్టారు. ఇది చరిత్రలో నిలిచిపోతుందని శనివారం మహానాడులో చెప్పుకొచ్చారు. ఆయన మాటలను ప్రజలు ఏమాత్రం విశ్వసించడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, లేకుంటే మరో మాట చెప్పి మోసం చేసిన వైనాలను వారు గుర్తు చేసుకుంటున్నారు. వీటన్నింటికీ సమాధానం చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నిస్తున్నారు.

కేఎస్ఈజెడ్‌లో నాడు అరాచకం



చంద్రన్న పాలనలో పోలీసు రాజ్యం: సెజ్ భూముల్లో నిర్బంధ కాండ (ఫైల్)

కాకినాడ స్పెషల్ ఎకనమిక్ జోన్(కేఎస్ఈజెడ్)లో తస్మదీయులకు లబ్ధి చేకూర్చాలని అప్పట్లో చంద్రబాబు హడావిడిగా అనుమతులు ఇచ్చేశారు. ఆయన గద్దె దిగిపోయాక మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి కేఎస్ఈజెడ్‌ను పట్టాలెక్కించారు. అప్పట్లో ప్రతిపక్షంలోకి వచ్చిన చంద్రబాబు మాట మార్చారు. అవసరం లేని భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తానని హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి రాగానే చంద్రబాబు మాటలు షరా మామూలే. ఆయన మాటలు నమ్మిన రైతులు సెజ్ భూముల్లో సాగుకు సన్నద్ధమైతే వారిపై నెలల తరబడి నిర్బంధకాండ కొనసాగించారు. అక్కడ నెలల తరబడి పోలీసు రాజ్యమే నడిపారు. వందలాది కేసులు పెట్టి రైతులను జైలుపాలు చేశారు.

జగన్ హయాంలో..

నాడు విపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర సందర్భంగా సెజ్‌లో పర్యటించారు. సెజ్‌కు అవసరం లేకున్నా భూములు సేకరించిన విషయం గుర్తించారు. తాను అధికారంలోకి రాగానే ఆ భూములను తిరిగి రైతులకు ఇచ్చేస్తానని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం కాకినాడ సెజ్‌లో సుమారు 2,180 ఎకరాలు రైతులకు తిరిగి ఇచ్చే ప్రక్రియ యుద్ధప్రాతిపదికన జరుగుతోంది.

పుష్కర మృతులు గుర్తున్నారా..



చంద్రబాబు ప్రచార యావకు భక్తులు బలి: 2015 గోదావరి పుష్కరాల నాటి ఘోర కలి (ఫైల్)

నాడు సీఎంగా ఉన్న చంద్రబాబు 2015 గోదావరి పుష్కరాల్లో 29 మందిని బలి తీసుకున్నారు. జనసందోహం కనిపించాలనే ప్రచార యావతో ఒక సినీ దర్శకుడు చంద్రబాబుపై చేసిన షూటింగ్ ఈ ఘోరానికి కారణమైంది. ఈ దుర్ఘటనను గోదావరి జిల్లా ప్రజలు ఎప్పటికీ మరువరు. చంద్రబాబు వీఐపీ ఘాట్ కాకుండా పుష్కరాల రేవులో స్నానం చేశారు. ఆ సమయంలో జనం బాగా కనిపించాలనే యావతో ఆ ఘాట్ గేట్లు మూసివేయడం, తరువాత ఒక్కసారిగా తెరవడంతో తొక్కిసలాట జరిగి, 29 మంది మృతి చెందారు. ఈ సంఘటన తర్వాత తమను పరామర్శించే తీరిక చంద్రబాబుకు లేకుండా పోయిందని మృతుల కుటుంబాలు ఇప్పటికీ దుమ్మెత్తిపోస్తున్నాయి. కమిటీలపై కమిటీలు వేసి ఈ విషాద సంఘటనను మసి పూసి మారేడుకాయగా చేసి, భక్తులదే తప్పు అన్నట్టుగా తేల్చారు. ఈ కుటుంబాల క్షోభపై మహానాడులో చంద్రబాబు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగలరా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

క్రాప్ హాలిడే హామీలు గాలికి..



అన్నదాతకు చంద్రబాబు జెల్ల:
క్రాప్ హాలిడే వేళ నారుమడి ధ్వంసం చేస్తున్న రైతులు (ఫైల్)

2011లో గిట్టుబాటు ధర లభించడం లేదని, సాగు సానుకూలంగా లేదని కోనసీమ రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారు. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు కోనసీమ వచ్చి, రైతులకు అండగా ఉంటానని కల్లబొల్లి కబుర్లు చెప్పారు. గిట్టుబాటు ధర ఇప్పిస్తానని, సకాలంలో క్లోజర్ పనులు చేయిస్తానని హామీలు గుప్పించారు. సీనియర్ ఐఏఎస్, మాజీ చీఫ్ సెక్రటరీ మోహన్ కందా నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన 15 సిఫారసులను స్వాగతించారు. వాటిని అధికారంలోకి రాగానే అమలుచేస్తానన్నారు. 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని అమలు చేసిన దాఖలాల్లేవు. పైపెచ్చు వ్యవసాయం దండగంటూ రైతుల మనసులు గాయపడేలా అవహేళన కూడా చేశారు.

మరి జగన్ అలా కాదే..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాదిరిగానే జగన్‌మోహన్‌రెడ్డి కూడా నాటి క్రాప్ హాలిడేను గుర్తెరిగి సీఎం అయిన తరువాత రైతుల పక్షాన నిలిచారు. ధాన్యానికి మద్దతు ధర విషయంలో చొరవ చూపారు. ప్రత్యేకంగా రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర లభించేలా చూస్తున్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి మూడో రోజు నుంచే రైతుల ఖాతాల్లో సొమ్ము వేయిస్తున్నారు. క్రాప్ హాలిడే సందర్భంలో హామీ ఇచ్చినట్టుగా ఉచిత పంటల బీమా, సకాలంలో నష్టపరిహారం పంపిణీ వంటివి అమలు చేస్తున్నారు.

అన్యాయంగా వేధించారు



కేఎస్ఈజెడ్ భూములు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన చంద్రబాబు ఆ మాటను నిలబెట్టుకోలేదు. పైగా రైతులపై అన్యాయంగా ఎదురు కేసులు పెట్టి నిలువునా వేధించారు. భూములు తిరిగి ఇవ్వడం మాట దేవుడెరుగు.. కేసులే కాకుండా, నెలల తరబడి వాక్ స్వాతంత్ర్యం లేకుండా చేశారు. అప్పట్లో రాక్షస రాజ్యమే నడిపారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక సెజ్‌లో అవసరం లేని భూములు తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేస్తున్నారు.

– బావిశెట్టి నారాయణస్వామి,
సెజ్ వ్యతిరేక పోరాట సమితి నాయకుడు

కాపులపై ఉక్కుపాదం



ఉద్యమ నేతపై దాష్టీకం : ముద్రగడ పద్మనాభాన్ని బలవంతంగా వ్యాన్‌లో తీసుకెళ్తున్న పోలీసులు (ఫైల్)

కాపులకు బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమిస్తున్న మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై చంద్రబాబు పాలనలో పోలీసులు దాష్టీకాలకు పాల్పడ్డారు. ముద్రగడతో పాటు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని కాపు సామాజిక వర్గీయులపై వందలాది కేసులు బనాయించారు.

జగన్ చూపిన మానవత

కాపు ఉద్యమానికి సంబంధించిన కేసులన్నింటినీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చాక మానవతా దృక్పథంతో ఎత్తివేశారు. తుని రైలు దహనం దుర్ఘటనలో చంద్రబాబు అండ్ కో అక్రమంగా నమోదు చేసిన కేసులను ఇటీవల న్యాయస్థానం కొట్టివేసింది.

న్యూస్‌రీల్

రత్నగిరిపై భక్తుల రద్దీ



రూ.1500 వ్రతమండపంలో సత్యదేవుని వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

అన్నవరం: రత్నగిరి సత్యదేవుని సన్నిధి శనివారం భక్తులతో కిట కిటలాడింది. సుమారు 50 వేల మంది స్వామివారిని దర్శించి పూజలు చేశారు. రత్నగిరి పైన, రాష్ట్రంలోని పలుప్రాంతాలలో వివాహాలు జరుగుతుండడంతో పెద్ద సంఖ్యలో నవదంపతులు సత్యదేవుని సన్నిధికి విచ్చేసి స్వామివారి వ్రతాలాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం, వ్రత మండపాలు నవదంపతులు, భ క్తులతో నిండిపోయాయి. ఉదయం నుంచి భక్త లు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చారు. స్వామి వారి వ్రతాలాచరించారు. అన్ని వ్రతమండపా లు, క్యూ లైన్లు, స్వామివారి ఆలయం భక్తులతో నిండిపోయాయి. సత్యదేవుడిని దర్శించిన అనంతరం భక్తులు సప్తగోకులంలో గోవులకు ప్రదక్షిణ చేశారు.స్వామివారి వ్రతాలు 3,800 నిర్వహించారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.50 లక్షలు ఆదాయం సమకూరింది.

గవర్నర్‌ను కలసిన 'నన్నయ' వీసీ



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న నన్నయ వీసీ పద్మరాజు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ చాన్స్‌లర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నన్నయ వీసీగా బాధ్యతలు చేపట్టిన తరువాత గవర్నర్‌ను కలుసుకుని, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

11 మండలాల్లో నేడు వడగాడ్పులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): జిల్లాలోని 11 మండలాల్లో ఆదివారం తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ మాధవీలత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చాగల్లు, గోకవరం, గోపాలపురం, కోరుకొండ, కొవ్వూరు, రాజమహేంద్రవరం అర్బన్, రూరల్, రాజానగరం, రంగంపేట, సీతానగరం, తాళ్లపూడిలలో 40 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలన్నారు. బయటకు వెళ్లేవారు తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాధవీలత కోరారు.

బాలబాలాజీ సన్నిధిలో భక్తుల కోలాహలం

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి వారి సన్నిధిలో శనివారం భక్తుల కోలాహలం నెలకొంది. మండుటెండలను సైతం లెక్క చేయకుండా వేలాదిగా తరలివచ్చిన భక్తులు పవిత్ర వైనతేయ గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి, శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువు తీరిన బాలబాలాజీ స్వామి వారిని దర్శించుకున్నారు.

చంద్రబాబువి పగటి కలలు

● వాగ్దానాలతో చంద్రబాబు మరోసారి బురిడీకి యత్నం
● ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా



రాజానగరం: పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిపోయిన చంద్రబాబు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల పేరిట తనలోని మహామాయలోడి రూపాన్ని మహానాడు వేదికగా ప్రదర్శించేందుకు సిద్ధమయ్యాడని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. శనివారం మహానాడులో చంద్రబాబుతోపాటు పలువురు నేతల ప్రసంగాలపై జక్కంపూడి రాజా స్పందిస్తూ పైవిధంగా వ్యాఖ్యానించారు. ఒకటి, రెండు మహానాడులు జరిగేటప్పటికే తాను ముఖ్యమంత్రి అయిపోయినట్టుగా చంద్రబాబు పగటి కలలు కంటూ పార్టీ నేతలను భ్రమింపజేస్తున్నాడన్నారు. ఇల్లు అలకగానే పండుగ కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. వచ్చే ఎన్నికలకు సంబంధించి మ్యానిఫెస్టోను ఆదివారం విడుదల చేస్తామనడాన్ని ప్రస్తావిస్తూ గతం (2014)లో మాదిరిగానే ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలతో ప్రజలను మరోసారి బురిడీ కొట్టించేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. ఈసారి ప్రజలతోపాటు టీడీపీ కార్యకర్తలను కూడా మోసం చేసేందుకు గాలం వేస్తున్నాడన్నారు. ఎన్నికలయ్యాక అందరినీ బోడిమల్లన్నలను చేస్తాడని హెచ్చరించారు. వచ్చే ఎన్నికలు నిజంగానే కురుక్షేత్ర సంగ్రామమేనన్నారు. , పాండవులెవరో, కౌరవులెవరో ప్రజలకు తెలుసునన్నారు. మరోసారి కాల్చి వాతపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆర్‌బీఐ రూ.2వేల కరెన్సీ నోటును చలామణిలో నుంచి ఉపసంహరిస్తున్నట్టుగా ప్రకటిస్తే అది తానే అలాచేయమని చెప్పానని గొప్పలు చెప్పుకోవడం చంద్రబాబుకే చెల్లిందన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చన్ననాయుడుతోపాటు ఆపార్టీలో సీనియర్లు సైతం లోకేష్ 'బాబు' అంటూ జపం చేయవలసిన దుస్థితి ఏర్పడిందని రాజా హేళన చేశారు. చంద్రబాబు పేరులో బాబు ఉంది కాబట్టి ఆయన్ని పిలిచారంటే అర్థం ఉంది, లోకేష్ పేరుకు బాబుకు కూడా తోక తగిలించి భజన చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే సంస్కృతి టీడీపీలోనే ఉందన్నారు.

లోవ జీర్ణోద్ధరణ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం



పూజల్లో ఈఓ విశ్వనాథరాజు, ఏఎంసీ చైర్మన్ బాబు దంపతులు

తుని రూరల్: తలుపులమ్మ అమ్మవారి లోవ జీర్ణోద్ధరణ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం వేదపండితులు రాణి సుబ్రహ్మణ్యశర్మ, శశాంక్ త్రిపాఠి, పురుషోత్తమ శర్మ, ప్రధాన అర్చకులు, అర్చకులచే శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద స్వస్తి, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాదన, యాగశాల ప్రవేశం, చతుర్వేద పారాయణం, చండీ హోమం, పూర్ణాహుతి, నీరాజన మంత్రపుష్పములు, మండపారాధన, అగ్నిప్రతిష్ఠాపనం తదితర పూజలు చేశారు. రూ.2 కోట్లతో ప్రధానాలయం, ఐదు అంతస్తుల మహామండపం పునఃనిర్మాణాలలో భాగంగా జీర్ణోద్ధరణ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు ఈనెల 31 వరకు జరగనున్నాయి. మొదట రోజు జరిగిన కార్యక్రమాల్లో లోవ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పెన్మెత్స విశ్వనాథరాజు దంపతులు, తుని మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు దంపతులు పీటలపై కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోవ ధర్మకర్తలి మండలి చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు, ధర్మకర్తలు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

నేడు : ఆదివారం ఉదయం 8 గంటలకు క్షేత్రపాలక, యోగిని, నవగ్రహ మండపారాధనలు, హోమాలు, జలాదివాసం, చతుర్వేద, చండీ పారాయణాలు, చండీ హోమం, పూర్ణాహుతి, నీరాజన పుష్పమంత్రములు, క్షీరాధివాసం, అష్ట దిగ్బలులు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈఓ విశ్వనాథరాజు తెలిపారు. ఈనెల 31న జరిగే పునఃప్రతిష్ఠా మహోత్సవాలకు రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఎంపీ వంగా గీత, కమిషనర్ ఎస్.సత్యనారాయణ, భక్తులు పాల్గొంటారన్నారు.

పారదర్శకంగా సచివాలయ ఉద్యోగుల బదిలీలు

కలెక్టర్ కృతికా శుక్లా



గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

కాకినాడ సిటీ: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలను అత్యంత పారదర్శకంగా చేపట్టేందుకు కృషి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ఎస్పీ సతీష్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మహేష్‌కుమార్‌తో కలసి రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, సర్వే, సాంఘిక సంక్షేమం, వ్యవసాయ, మత్స్య తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఖాళీ వివరాలను వెంటనే ప్రత్యేక పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. రిక్వెస్ట్ ప్రాతిపదికన ప్రొబేషన్ పూర్తయిన వారికి సీనియారిటీ ఆధారంగా ఉమ్మడి జిల్లా యూనిట్‌గా బదిలీలు చేపట్టనున్నట్లు వివరించారు. అంతర జిల్లాల బదిలీలకు స్పౌజ్, పరస్పర అంగీకారం అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నట్లు వివరించారు. జూన్ మూడో తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బదిలీకి అవసరమైన అన్ని ధ్రువపత్రాలు అప్‌లోడ్ చేసేలా అభ్యర్థులకు మార్గనిర్దేశం చేయాలన్నారు. జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్, డీపీవో ఆర్.విక్టర్, డీఎంహెచ్‌వో ఆర్.రమేష్, ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం జగదీష్‌కు కలెక్టర్ అభినందన

కోటనందూరు మండలం కేఈ చిన్నయ్యపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం బీఎస్ఎస్‌పి జగదీష్‌కు కలెక్టర్ కృతికా శుక్లా శనివారం కలెక్టరేట్‌లో జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించారు. నాణేలు, కరెన్సీ, స్టాంపులు, న్యూస్ పేపర్లు, మాస పత్రికలు వంటి 19 రకాల సేకరణల ద్వారా ఆయనకు ఇటీవల పశ్చిమ బెంగాల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం ద్వారా జీవిత సాఫల్య పురస్కారం -2023 పొందారు. వీటితో పాటు ఇప్పటివరకు ఆయన నాలుగు వేలకు పైగా అవార్డులు, 130 ప్రపంచ రికార్డులు, 12 డాక్టరేట్లు, 4 సువర్ణ కంకణాలు, రెండు నంది అవార్డులు, గవర్నర్ సిల్వర్ మెడల్, కలెక్టర్, రిపబ్లిక్ డే అవార్డులను జగదీష్ పొందారు.

వైద్యాధికారికి కలెక్టర్ షోకాజ్ నోటీసు

● విధుల్లో అలసత్వంపై ఆగ్రహం
● హెడ్‌నర్స్ సస్పెన్షన్‌కు సిఫార్సు

రాజానగరం: పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తున్నారంటూ కలెక్టర్ కె.మాధవీలత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురిపై చర్యలకు ఆదేశించారు. శనివారం పాలచర్ల పీహెచ్‌సీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులు, గర్భిణులు, బాలింతలు, శిశువుల వివరాలకు సంబంధించిన రికార్డులు అప్‌డేట్ చేయకపోవడం, వాటికి సంబంధించిన అడిగిన ప్రశ్నలకు వైద్య సిబ్బంది సరైన సమాధానం ఇవ్వకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా ఉదయం సమయంలో పీహెచ్‌సీలకు ఎక్కువ మంది రోగులు వైద్యం కోసం వస్తుంటారని, కానీ ఇక్కడ నలుగురు కంటే ఎక్కువ లేరంటే సిబ్బంది పనితీరు ఏవిధంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఆసుపత్రి పరిధిలో గర్భిణులు ఎంతమంది, వచ్చే నెలలో డెలివరీకి వచ్చేవారెవరనే వివరాలు తెలిపేలా రిజిస్టర్ లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న పీహెచ్‌సీ వైద్యాధికారి టి.బెనెడిక్ట్‌ని సంజాయిషీ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసు జారీ చేశారు. హెడ్‌నర్స్ ఎస్.గంగాభవానిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారికి సిఫార్సు చేశారు.

గృహ నిర్మాణాల పరిశీలన

తొలుత పాలచర్ల లేఅవుట్‌లో పేదలకు పంపిణీ చేసిన స్థలాల్లో గృహ నిర్మాణాలను కలెక్టర్ మాధవీలత పరిశీలించారు. ఈ లేఅవుట్‌లో 49 ఇళ్లకు 37 ఇళ్ల నిర్మాణంలో ఉన్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తిచేసేలా శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం కొంతమంది లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. గృహనిర్మాణ శాఖ జిల్లా అధికారి పరశురామ్, తహసీల్దార్ పవన్‌కుమార్, విద్యుత్ శాఖ ఈఈ డేవిడ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రవికుమార్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

కాకినాడ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 18510 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
తుని	రూ. 900/-
ప్రత్తిపాడు	రూ. 885/-
జగ్గంపేట	రూ. 885/-
పిఠాపురం	రూ. 745/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కాకినాడ సిటీ	రూ. 930/-
కాకినాడ రూరల్	రూ. 930/-
పెద్దాపురం	రూ. 850/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

వాడపల్లి.. భక్తజనవాహిని

స్వామివారిని దర్శించుకున్న 35 వేల మంది



ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతి కెక్కిన వాడపల్లి దివ్యక్షేత్రానికి శనివారం భక్తజనవాహిని తరలివచ్చింది. శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువు తీరిన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని సుమారు 35 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఏడు శనివారాల నోము ఆచరించిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. పలు గ్రామాల నుంచి భక్తులు కాలి నడకన వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. వేకువజాము నుంచే భక్తుల రాక ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్వామి వారిని వివిధ రకాల పుష్పమాలికలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద విరాళాలు, వివిధ సేవలు, లడ్డూ విక్రయం, ఇతర విరాళాల రూపంలో స్వామి వారికి రూ.17,67,908 ఆదాయం సమకూరిందని ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.

స్కూటీని ఢీకొన్న లారీ.. మహిళ దుర్మరణం

ఏలేశ్వరం: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం పాలైంది. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక లింగవరం కాలనీకి చెందిన వెంగళ నాగలక్ష్మి (28) శనివారం స్కూటీపై వెళ్తోంది. పట్టణంలోని లారీ యూనియన్ ఆఫీసు సమీపానికి రాగానే వెనుక నుంచి వస్తున్న లారీ ఆమె స్కూటీని బలంగా ఢీకొంది. బలమైన గాయాలవడంతో నాగలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు భర్త శ్రీనివాసరావు, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీనివాసరావు కూలి పనులు చేసుకుని జీవిస్తుంటాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, EAST GODAVARI DIVISION
Tenders invited from contractors for NIT No.9 & 39/2023-24, Dt:27.05.2023 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 31 works Est. cost varies from Rs.2.00 Lakhs to Rs.11.00 Lakhs.
Last date for receipt of tender Dt:08.06.2023 upto 4.00 PM
Note : For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457
Sd/- LAKSHMANA REDDY Executive Engineer
APEWIDC, Kakinada

గోడు విని.. తోడుగా నిలిచి..

- ఇటీవల కొవ్వూరులో సీఎం జగన్‌కు తన కష్టం చెప్పుకొన్న దివ్యాంగుడు
- రూ.5 లక్షల సాయం మంజూరు చేసిన ప్రభుత్వం
- చెక్కు అందజేసిన కలెక్టర్ మాధవీలత



సీఎం జగన్‌కు వినతిపత్రం అందిస్తున్న నాగరాజు (ఫైల్)



నాగరాజుకు చెక్ అందిస్తున్న కలెక్టర్ మాధవీలత

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): ప్రజల కష్టాలు విని.. చలించి.. స్పందించి.. అవసరమైన సహాయం అందించి.. తోడుగా ఉన్నాననే మనోధైర్యం కల్పించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అగ్రస్థానమనే విషయం మరోసారి రుజువైంది. ఇటీవల కొవ్వూరులో నిర్వహించిన జగనన్న విద్యా దీవెన సభకు వచ్చిన ఆయనకు.. పలువురు వివిధ సమస్యలపై వినతులు ఇవ్వడం.. వారిలో ఇటీవల అనేక మందికి రూ.21 లక్షల మేర ఆర్థిక సాయం చేసిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో ఓ దివ్యాంగుడికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ భరోసా కల్పించారు. జిల్లాలోని గోపాలపురానికి చెందిన చల్లా వీర నాగరాజు బీకాం పూర్తి చేసి, ప్రస్తుతం ఎంకాం చదువుతున్నాడు. 2015లో ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌తో 98 శాతం శారీరక అంగవైకల్యానికి గురయ్యాడు. నాటి టీడీపీ ప్రభుత్వంలో ఇతడికి ఎటువంటి సహాయమూ అందలేదు. ప్రస్తుతం మానవత్వంతో స్పందించే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన రావడంతో.. అతడు తన సమస్యను స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, హోం మంత్రి తానేటి వనిత దృష్టికి తీసుకువెళ్లాడు. నాగరాజు దుస్థితి చూసి ఎమ్మెల్యే, మంత్రి చలించిపోయారు. వారి సూచన మేరకు ఈ నెల 24న కొవ్వూరు సభకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నేరుగా కలిశాడు. అతడి కష్టాలపై స్పందించిన సీఎం జగన్.. రూ.5 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేశారు. ఈమేరకు చెక్కును కలెక్టర్ కె.మాధవీలత శనివారం కలెక్టరేట్‌లో నాగరాజుకు అందజేశారు. చదువుతో సమాజంలో మంచి గుర్తింపు పొందే అవకాశం ఉందని, చదువు కొనసాగించాలని అతడికి సూచించారు. ముఖ్యమంత్రి అందజేసిన ఆర్థిక సహాయంతో జీవనోపాధికి అవసరమైన యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఆసక్తి మేరకు జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన నైపుణ్యం అందిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం కింద వలంటీర్ ప్రతి నెలా తన ఇంటికి వచ్చి రూ.3 వేలు పెన్షన్ అందిస్తున్నారని నాగరాజు చెప్పాడు. తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించిన సీఎంకు, హోం మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్‌లకు కృతజ్ఞతలు తెలిపాడు. తన కష్టంపై స్పందించి, సాయం అందించిన సీఎం జగన్ మనసున్న మారాజు అని నాగరాజు కొనియాడాడు.

31న గవర్నర్ అబ్దుల్ నజీర్ కాకినాడ రాక



గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

జేఎన్‌టీయూకే స్నాతకోత్సవానికి హాజరు

కాకినాడ సిటీ: కాకినాడలో ఈ నెల 31న జరిగే జేఎన్‌టీయూకే స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కులపతి హోదాలో హాజరు కానున్నారు. ఆయన పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సమన్వయ శాఖల అధికారులను కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్‌కుమార్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ కోర్టు హాలులో శనివారం ఆమె సమావేశమయ్యారు. గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఉదయం 10.50 నుంచి మధ్యాహ్నం 2.45 గంటల వరకూ ఆయన పర్యటన ఉంటుందన్నారు. పోలీస్ పరేడ్ మైదానంలో హెలిప్యాడ్, గెస్ట్‌హౌస్, సభా వేదిక తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను ఎస్పీ సతీష్‌కుమార్ ఈ సందర్భంగా వివరించారు. దాదాపు 1,200 మంది కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నామని జేఎన్‌టీయూకే రిజిస్ట్రార్ ఎల్.సుమలత తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ ఎన్‌వీవీ సత్యనారాయణ, కాకినాడ ఆర్డీఓ బీవీ రమణ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, డీఎంహెచ్‌ఓ ఆర్.రమేష్, డీఎస్పీ మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పండ్ల వ్యాపారి మృతి

కాకినాడ రూరల్: రోడ్డు ప్రమాదంలో ఓ పండ్ల వ్యాపారి మృతి చెందాడు. తిమ్మాపురం పోలీసుల కథనం ప్రకారం.. పిఠాపురం మండలం రాపర్తి గ్రామానికి చెందిన కొమ్ముకూరి దేవరాజు (45) ఆటోపై ఊరూరా పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ప్రస్తుతం అతడు రమణయ్యపేటలో ఉంటున్నాడు. పిఠాపురం మార్కెట్‌లో పండ్లు కొనుగోలు చేసుకునేందుకు సొంత ఆటోపై శనివారం తెల్లవారుజామున బయలుదేరాడు. తిమ్మాపురం మెయిన్ రోడ్డుపై వేంకటేశ్వరస్వామి గుడి ఎదురుగా గుర్తు తెలియని భారీ వాహనం దేవరాజు ఆటోను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో దేవరాజు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. అతడికి భార్య, డిగ్రీ చదువుతున్న కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు.

శ్రీవారి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

ద్వారకాతిరుమల: శ్రీవారి దివ్య క్షేత్రం శనివారం భక్తజన సంద్రమైంది. స్వామివారికి ప్రీతికరమైన రోజు, అందులోను వేసవి సెలవులు కావడంతో వేలాది మంది భక్తులు ఆలయానికి తరలి వచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తుల రాక ప్రారంభం కావడంతో క్షేత్రం పరిసరాలు సందడిగా మారాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, అనివేటి మండపం, తూర్పు రాజగోపుర ప్రాంతాలతో పాటు, కేశ ఖండనశాల ఇతర విభాగాలు భక్తులతో కిక్కిరిసాయి.

ఆలయ అనివేటి మండపంలో తిరుమల తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టుకు చెందిన పలు భజన మండలి సభ్యులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు చూపరులను అలరించాయి. వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా దేవస్థానం అధికారులు, సిబ్బంది వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. క్షేత్రంలో సాయంత్రం వరకూ భక్తుల రద్దీ కొనసాగింది.



ఆలయం వద్ద భక్తుల రద్దీ

కొలిక్కి వచ్చిన టీచర్ల 'బదిలీ' లెక్క

- అన్ని కేటగిరీలూ కలిపి 8,025 దరఖాస్తులు
- చురుకుగా పరిశీలన

రాయవరం/బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఉపాధ్యాయ బదిలీ దరఖాస్తుల లెక్క ఓ కొలిక్కి వచ్చింది. ఈ నెల 24వ తేదీ నుంచి బదిలీ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా, గడువు శుక్రవారం అర్ధరాత్రితో ముగిసింది. జీరో సర్వీసు ఇవ్వడంతో భారీ స్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా బదిలీలు చేస్తున్న విషయం పాఠకులకు విదితమే. కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల నుంచి 8,025 మంది ఉపాధ్యాయులు బదిలీలకు దరఖాస్తు చేస్తున్నారు. వీరిలో గ్రేడ్-2 హెచ్‌ఎం 310, ఎస్‌ఏ (గణితం)-688, ఎస్‌ఏ (బీఎస్)-362, ఎస్‌ఏ (సోషల్)-493, ఎస్‌ఏ (పీఎస్)-450, ఎస్‌ఏ(పీఈటీ)-197, ఎస్‌ఏ (ఇంగ్లిష్)-527, ఎస్‌ఏ (హిందీ)-317, ఎస్‌ఏ (సంస్కృతం)-06, ఎస్‌ఏ (తెలుగు)-429, ఎస్‌ఏ (ఉర్దూ)-02, పీఎస్ హెచ్‌ఎం-293, ఎస్‌జీటీలు-3,784, లాంగ్వేజ్ పండిట్ (తెలుగు)-79, ఎల్‌పీ (హిందీ)-36, ఎల్‌పీ (సంస్కృతం)-1, పీఈటీ-51 మంది చొప్పున ఉన్నారు. ఉపాధ్యాయుల బదిలీలపై అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి కేఎస్‌వీఎస్ అన్నపూర్ణ ధ్రువీకరించారు. వీరు కాకుండా లాంగ్ స్టాండింగ్‌లో 1,874, రీ అప్పోర్షన్ కేటగిరీ కింద కంపల్సరీ బదిలీల్లో 1,641 చొప్పున బదిలీ దరఖాస్తులు వచ్చాయి.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు ప్రారంభం



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే దొరబాబు

పిఠాపురం: ఆంధ్రప్రదేశ్ సీనియర్ అంతర్ జిల్లా రగ్బీ పోటీలను పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు శనివారం ప్రారంభించారు. స్థానిక ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ క్రీడా మైదానంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ, రాష్ట్రానికి, దేశానికి వన్నె తెచ్చే క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. పాఠశాలలు, కళాశాలలతో పాటు క్రీడా మైదానాల అభివృద్ధికి చర్యలు తీసుకుందన్నారు. మేటి క్రీడాకారులు పుట్టిన పిఠాపురంలో మరింత మంది ప్రతిభావంతులను తయారు చేసేందుకు కృషి చేయాలని నిర్వాహకులను కోరారు. క్రీడలకు, క్రీడాకారులకు సంబంధించి ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని, ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని, దేశానికి, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని క్రీడాకారులను కోరారు. పిఠాపురంలో క్రీడా మైదానాల అభివృద్ధికి ఇప్పటికే అన్ని చర్యలూ తీసుకున్నామని, రానున్న రోజుల్లో ఆటస్థలాలను మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు గండేపల్లి బాబీ, పచ్చిమళ్ల అప్పలరాజు, కొత్తపల్లి సత్యనారాయణ, పెదపాటి నాగేశ్వరరావు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ నాయకుడు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా పురుష, మహిళా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఆదివారం పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తామని లక్ష్మణరావు తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ ONE SITTING: 10th, 12th, B.A, B.Com., B.Sc., M.A., M.Com, M.Sc, B.Ed, BBA, BCA, MBA, MCA, Nursing, Pharmacy, Dip in Vet, B.Tech., from Recog. University in India (for Discontinued) ✆ : 73383 76874 [R-05]

DISTANCE EDUCATION

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, BLi.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్: 81799 52043, 98495 82043 [V- 1894]

Real Estate

REAL ESTATE

■ రాజమండ్రి పరిసర ప్రాంతాలలోస్థలాలు, ఇల్లు, ఫ్లాట్స్ తక్కువ ధరలో. Housing Loan సదుపాయం కలదు. Cont: 83418 54747, 96663 79497 [R-1199354]

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సాసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6950]

FOR SALE

■ కాకినాడ, భానుగుడి దగ్గరలో మిలటరీ రోడ్‌లో ప్రముఖ రెయిన్‌బో రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. వివరములకు ✆ : 79814 67713 [R-52]

GODOWN FOR SALE

■ కాకినాడ, వాకలపూడి సినిమాహాలు దగ్గరలో 30 సెంట్లు సుమారు (1450 చ॥గ॥లు) స్థలంలో 8,000 చ॥అ॥ కాంక్రీటు ఫ్లోరింగ్‌తో గొడౌన్ మొత్తం (లేదా) విడిగా అమ్మకం. 2000 చ॥అ॥లు X 4 భాగాలుగా ఒక్కొక్క భాగం 360 చ॥గ॥/2000 చ॥అ॥ సుమారు అద్దె 40,000/- రెంట్ నెలకు వస్తుంది. ✆ : 99493 43008 [R-54]



indraprastha
33 Lakhs onwards
2BHK With (1000 sft)
Ready to Move in
E/W ఫేసింగ్ గల డీలక్స్ ఫ్లాట్స్
వాకలపూడి మెయిన్‌రోడ్
కాకినాడ (80 Feet)
94921 41942
98491 51412

FLAT FOR SALE

■ కాకినాడ సూర్యనారాయణ పురము లో బుర్రావారి వీధిలో 2 బెడ్ /సింగిల్ బెడ్ రూమ్స్ టేర్రస్ పోర్షన్ 1బెడ్ పోర్షన్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు.సంప్ర, 9948289038 . [C-1161221]

■ రాజమండ్రి జె.ఎన్.రోడ్డు AKC కాలేజ్ రోడ్‌లో సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కొత్త అపార్ట్‌మెంట్‌లో 3000 Sft, E/F, 4 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. సంప్ర : 98482 72317 [V-1853]

■ కాకినాడ గాంధీనగర్ పార్క్ ఎదురుగా 2BHK, ల్యాట్ ఫ్లాట్ 800 Sft, (40 UDS), మార్బుల్ ఫ్లోరింగ్, W/F తూర్పు వైపు నడక, గ్రౌండ్ ఫ్లోర్, లిఫ్ట్, కార్ పార్కింగ్, ఫర్నిషెడ్ సీలింగ్, కబోర్డ్స్ సౌకర్యాలతో అమ్మబడును. ఫోన్ : 91773 97789 [V- 1869]

■ 2 & 3 BHK Luxury Flats with quality construction with all facilities at reasonable price in Katari Residency, Back side of TTD Function Hall, Pindiproluvari Street, Balajicheruvu Centre, kakinada. ✆ : 98480 47799 [R-35]

■ Flats For Sale. RERA Approved East & West Facings 3 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, అయ్యప్పస్వామి గుడికి దగ్గరలో తూరంగి, కాకినాడ. కార్ పార్కింగ్, కబోర్డ్స్ మొ॥లగు అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలవు. ఫోన్: 92474 61155, 84990 95062 [V- 1898]

HOUSE FOR SALE

■ ★★ అద్భుత అవకాశం. మోరంపూడికి 7 కి.మీ. పుణ్యక్షేత్రం DTCPలో G+1 2,400 Sft. ఇల్లు 356 చ॥గ॥ల్లో తూర్పు 33 అ॥ రోడ్‌తో, అర్జంట్ సేల్ రూ॥ 75 లక్షలే! ✆ : 93473 96153 [R-07]

■ 3 BHK వెస్ట్ ఫేస్ డ్యూప్లెక్స్ హౌస్ @ రాజమండ్రి, దివాన్‌చెరువు దగ్గర కేవలం 65 లక్షలకు అమ్మకానికి కలదు, 176. Sq. Yds విస్తీర్ణంలో, గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నది . Ct:9299708357,9381892423. [C-1216708]

■ కొంతమూరు, రాజమండ్రి : రాజానగర్ నగర్ నందు మనీష్ పంక్షన్ హాల్ వెనుక RUDA లే అవుట్‌లో E/F (165 చ॥గ॥), W/F (159 చ॥గ॥)లలో నిర్మించిన ఇండివిడ్యువల్ ఇళ్ళు అమ్మకానికి కలవు. రెడీ టు మూవ్, పక్కా వాస్తు. ఫోన్: 94407 00820 [V-1917]

BUILDING FOR SALE

■ కాకినాడ జ్యువెల్ మెడోస్ వెనుక జనచైతన్య లేఅవుట్‌లో E/F 178 గజాలలో ఇండివిడ్యువల్ బిల్డింగ్ అన్ని సదుపాయాలతో అమ్మకమునకు కలదు. Ready to Occupy. Cont : 92478 83139 [R-15532]

LAND FOR SALE

■ కాకినాడ సిటీ,న్యూ హైవే to అమలాపురం చీడిగ గ్రామం నందు East Facing గల 1/2 Acre Land అమ్మకమునకు కలదు. సంప్ర: 9989605600 [G-785830]

■ రెండు ఎకరం సాగు భూమి అమ్మబడును వెల్ల గ్రామం రామచంద్రాపురం మండలం సంప్రదించు ఫోన్ నెంబర్ 9618410000 . [C-1216707]

SITE FOR SALE

■ అమలాపురం నల్ల వంతెన దిగువన వృషభం ప్రక్క దారిలో 5 సెంట్లు మరియు స్వర్ణ వాటర్ ప్లాంట్ వెనుక ఈస్ట్ ఫేసింగ్ 4 సెంట్లు స్థలం అమ్మకం.✆: 90000 56776, 86865 57113 [R-1180816]

■ పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం పట్టణంలో రాయపేట నందు సుమారు 900 చ॥గ॥ల పాత ఇంటితో ఉన్న 60 అడుగుల సిమెంట్ రోడ్, నార్త్ వెస్ట్ కార్నర్ స్థలం అపార్ట్‌మెంట్స్‌కు, నర్సింగ్‌హోమ్, కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనువైనది అమ్మకం. ✆ : 81215 94956 [R-1154791]

■ దివాన్ చెరువు అంబికా ఎన్‌క్లేవ్‌నందు M.F. Convenction Hall ఎదురుగా 40 అడుగుల రోడ్డుకి చేర్చి నార్త్ ఈస్ట్ కార్నర్ సైట్ అమ్మబడును. కొలతలు 83'X 55' (507 చ॥గ॥) Sq yard Rs. 20,000/- Contact : 94401 76274 [R-1199356]

PLOT FOR SALE

■ కాకినాడ రూరల్, అచ్చంపేట - గొంచాల మీదుగా సామర్లకోట వెళ్ళు 60 అడుగుల రోడ్డుకి చేర్చి తూర్పు ఫేసింగ్‌లో 213 చ॥గ॥లలో 2 Plots అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 94921 23355 [V- 1906]

■ రాజమండ్రి శ్యామల నగర్, ఓంకార్ స్ట్రీట్ లో 200 చ.గజాలు, North Facing ప్లాట్ క్లియర్ టైటిల్‌తో అమ్మకానికి కలదు. సంప్ర: 9370600475. [HA-11201]

■ రాజమండ్రి నియర్ తిలక్ రోడ్ ప్రశాంతి ఎస్టేట్ 529 Sq.yards (50x95) సౌత్ ఫేసింగ్ DTCP లే అవుట్ అమ్మకానికి కలదు. ఫోన్: 94936 32727 [V-1912]

■ రాజమండ్రి దివాన్ చెరువు హైవేకి దగ్గర్లో 250 చ॥గ॥లు దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మబడును. Contact: 8885559808, 8885499099. P [C-784724]

■ 25 సెంట్లు భూమి 4 లక్షలు మాత్రమే. ప్రకాశం జిల్లా, పొదిలి - కనిగిరి పరిసర ప్రాంతాలలో మెయిన్ రోడ్ ఫేస్ వెంచర్ నందు. ఫ్రీ రిజిస్ట్రేషన్ & పట్టాదారు పాసు బుక్ కూడా ఇప్పించబడును. ఫోన్: 99669 66796 P [V-1911]

■ East Facing, DTCP Layout, 33x45:165 sq.y, near FCI godowns, Korupalli Village, Karapa, Kakinada. 15,000/- per sq.y. Genuine buyers Call 9441129861, 9617656124. [WB-8531]

■ రాజమండ్రి-కాకినాడ ADB రోడ్‌లో ప్రగతి, ఆదిత్య, ఇంజనీరింగ్స్ కాలేజ్ దగ్గరలో సుకృతి DTCP లే అవుట్‌లో ప్లాట్ నెం.61/244 చ॥గ॥లు East Face, ప్లాట్ నెం.156/244 చ॥గ॥లు, East Face, ప్లాట్ నెం. 301/467 చ॥గ॥లు, South East Face, ప్లాట్ నెం.525/ 340 చ॥గ॥లు, East Face, ప్లాట్ నెం.526/341 చ॥గ॥లు, East Face, ప్లాట్స్ అమ్మకమునకు కలదు. ఫోన్: 98664 33643 [V- 1900]

LEASE

■ Fully Furnished Restaurant (2000 Sq.Feet) for Lease with wide parking ARUNA PALACE (Service Apartments) (Function Hall) Opp. Mahakaleswara Temple, ISKON Road, Rajamahendravaram. ✆ : 98491 23555 [R-5803]

TO-LET

■ RTC అమలాపురం బస్టాండ్ ఆవరణలో (సైకిల్ స్టాండ్ ప్రక్క నుంచి) డిపో మేనేజర్ ఆఫీస్ ప్రహరిగోడ దగ్గర వరకు ఉన్న 100x75 అ॥ ఖాళీ స్థలం (విడిగా) అద్దెకు కలదు. Cont : 98854 56855 [R-1180815]

Services

BUSINESS OFFER



■ మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. ఫోన్ : 9092692403 [HA-110]

MARRIAGE BUREAU



■ మాల క్రిస్టియన్ లేట్ మ్యారేజ్ వయస్సు 41 సం॥లు H-5'5" PG. రైల్వేజాబ్ నెలకు 80 వేలు జీతం వరుడికి డిగ్రీ B.Sc., B.Ed., M.Sc., B.Ed., వధువు కావలెను. నోబ్రోకర్స్. ✆ : 96769 82230 [R-1154797]

Wanted

■ ఇంటిలోనే ఉంటూ పనిచేసే ఆడ మనిషి కావలెను. ఫోన్ : 9346577337 [HA-1754]

■ Experienced, Qualified Teachers to teach Telugu, English, Maths, NS, PS, Sadhana High School, Tilak St., Kakinada ✆ : 98482 26333 [R-55]

■ ప్రముఖ విద్యా సంస్థ, కాకినాడ, శాంతి నగర్ నందు Nur-X Class వరకు బోధించుటకు టీచర్స్ కావలెను. అన్ని సబ్జెక్ట్స్ బోధించుటకు ✆ : 95814 21222, 98852 51777 [R-1805]

■ రాజమండ్రిలో అమెజాన్ ప్రొడక్ట్స్ డెలివరీ చేయడానికి డెలివరీ బాయ్స్ కావలెను. జీతం :13,000+పెట్రోల్ ఇవ్వబడును. ఆండ్రాయిడ్ ఫోన్ బైక్ లైసెన్స్ కావలెను. ✆ : 095531 38616, 091333 81333 [R-5888]

■ రాజమండ్రిలో గల సంపన్నుల ఇంట్లో ఇంటి పని చేయుటకు ఏ బాధరా బంధీ లేని 40 నుండి 50 సం॥రాలు వయస్సుగల ఆడ లేదా మగ మనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు వసతి కల్పించబడును. ✆: 6300207691 [R-5887]

■ డ్రైవర్ : లైసెన్స్ బ్యాడ్జి కలిగి అనుభవం కలిగిన వారు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించండి. నయన ఐ కేర్, శ్రీనగర్, భానుగుడి, కాకినాడ-3, ఇంటర్వ్యూ : 29-05- 2023 (సోమవారం) ఉ॥ 11 గం॥ నుండి 4 గం॥ వరకు [R-15534]

■ పెయింటర్స్ కావలెను. జీతం : రూ.15,000/- నుండి రూ. 18,000/- వరకు. ఉచిత భోజన సౌకర్యం కలదు. Cont : శ్రీదేవి ఫంక్షన్ హాల్, కాకినాడ రోడ్, జి.మామిడాడ. ✆ : 73966 14017 [R-30]

■ పెద్దాపురం సమీపంలో ప్రముఖ కంపెని నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, X ఆర్మీ సర్వీస్ మెన్ కావలెను. జీతం : 13K to 24K ఫ్రీ వసతి కలదు. ✆ : 81212 25906 [R-1199359]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786362]

■ డాక్టర్ గైనకాలజీ DGO/MS/MD, అర్హత కలిగిన లేడీ డాక్టర్ నిజామాబాద్ కేంద్ర ఆసుపత్రిలో పనిచేయుటకు కావలెను. సంప్ర: డా॥ మోహన్ ఫోన్ : 9676406544. [HA-11210]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 9000408325 [G-786375]

■ రాజమండ్రిలో ఉన్న ప్రముఖ HP Petrol Bunk నందు పనిచేయుటకు (సేల్స్) స్త్రీలు/పురుషులు కావలెను. Contact: 73372 54355 [R-1199357]

■ ఇంటర్ ఎనీ గ్రూప్ పాసైన వారికి 100% ఉద్యోగ అవకాశాలు గల జనరల్ నర్సింగ్ (GNM) కోర్సులో చేరి వెను వెంటనే ఉద్యోగం పొందండి. కాకినాడ. ✆ : 98488 51528, 63054 71254 [R-48]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.10,000 నుండి రూ.12,000 వరకు.Cont శ్రీదేవి హోండా, ఆథరైజ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. [R-24]

■ రాజమండ్రిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M/F) కావలెను. 8గం॥లు డ్యూటీ, జీతం : 10 వేలు + ESI + PF Cont: 73374 34569, 70132 17147 [R-4635]

■ ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి మాత్రమే ఫ్రాంచైజ్ ఇవ్వబడును. Mega Group Man Power & Security. Cont : 7032610569, 7093125169. [NA-5635]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7995374999 [HA-208]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 20000/- నుండి 26000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9966568882, 9963489661. [HA-198]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్: 9640648899, 9640528899 [HA-206]

■ డైరెక్ట్ జాబ్ 18-50 సం.ల మహిళలు/మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+భోజనం+ జీతం: 16000-30000 వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్: 7799087387. [H-781493]

■ నిడదవోలు, శంకరాపురం, (గ్రామం), యర్నగూడెం రోడ్, హృదయాలయం ఉచిత మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో పిల్లల సంరక్షణ ఆయాలు స్త్రీ-2 జీతం:15000/- మగ-1, అసిస్టెంట్ టీచర్/వార్డెన్ (స్త్రీ) -2, జీతం: 12000/- డ్రైవర్ జీతం 14000/-, సంప్ర: 6281704979, 94409 42148 [P-322]

■ Wanted teachers for (NS/Eng. High School, Elementary Maths) Sal : 12000-18000 and negotiable Qualification : any Degree or B.Tech., Contact: Prakasham EM High School Madhuranagar Kakinada ✆ : 9948881449, 6302305325, 8247034456 [R-1806]

■ హైదరాబాదులో ఇంటి పని చేయుటకు (30-50 సం॥లు) గల ఏ బాదర బంధీ లేని ఆడవారు కావలెను. వసతి ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం. భార్య భర్తలు అయినచో భర్తకు కార్ డ్రైవింగ్ వచ్చి ఉండవలెను. సెల్ : 9121 37 9595 [R-5876]

■ Wanted Teachers I to X (E.M) LKG to 5th : Mother Teacher & 6th to 10th : English, Social, Hindi. To Work at V.J.H. School, Nadakuduru. Cont : 98485 32277 [R-53]

■ Wanted Job Vacancy Computer Teachers MS-Office, DCA, Photoshop, C, C++, Tally, JAVA, Python AK'S Global HI-Tech Computer Education Lalacheruvu, RJY. 7799525428, 7799525429 [WB-8995]

■ Wanted Teachers (CBSE), NEET & JEE Faculty, S:12-15 Lakhs, Exp.Candidates, Send C.V.Mail ID:dheeranchinnamalai schoolresume@gmail.com, Dheeran Chinnamalai School & Krishnagiri (Dist), Tamilnadu, ✆ +91 94428 82228. [T-1148520]

■ జూన్ మొదటివారంలో అమెరికా వెళ్లుతున్న మాకు ఇంటి పనులు చేయుటకు 40-50సం॥ వయస్సుగల ఆడమనిషి కావలెను. USA విజిటింగ్ వీసా కలిగిన వారు మాత్రమే సంప్రదించగలరు. ఫోన్ : 9290415199 [HA-93529]

■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రొడక్ట్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు(60000/-) సంప్ర॥ 9381273113, 8179714596 [G-785817]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221307]

■ లేడీ టీచర్లు కావలెను. వసతి ఫ్రీ, జీతం. D.Ed., B.Ed., డిగ్రీ-7 వేలు నుండి 10 వేలు వరకు, హెల్పర్లు :10th/ ఇంటర్-జీతం: 5 వేలు నుండి 6 వేలు వరకు. స్కూల్ సూపర్ వైజర్ (M/F)10 నుండి 12 వేలు వరకు. మీ Resume ను సెల్: 98498 54673 కు మెసేజ్/వాట్సాప్ చేయండి. విశ్వశాంతి E.M. స్కూల్ మల్లాం, పిఠాపురం (మం) కాకినాడజిల్లా. [R-51]

FACULTY TEACHERS

■ WANTED TEACHERS Trained And Untrained Teachers To Teach Nursery To Xth (EM). Attend Walk in interview from 29.5.2023 To 1.6.23 with all original certificates. Attractive Salary. Bala Manikanta EM SCHOOL, Dwarapudi . 9494656142 [H-780856]

■ English Teachers' Training to get Trained, Certified & Get Highly Paid Jobs in Top 500 Edu Inst: Cont.9248481331 [HA-11207]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140.
అమలాపురం-9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట: సెల్ : 99516 02941, 08855-233559,
రామచంద్రపురం : సెల్ : 99516 02936
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010